డాక్టర్ నిర్లక్ష్యంతో ఎడ్లు మృతి

● గుడిహత్నూర్ పశువైద్యశాల వద్ద ఎడ్ల కళేబరాలతో రైతుల నిరసన

పశువైద్యశాల ఎదుట ట్రాక్టర్‌లో ఎడ్ల కళేబరాలు

గుడిహత్నూర్, ఆగస్టు 30 : గుడిహత్నూర్‌లోని ముండె బలిరాంకు చెందిన ఎడ్లకు సరైన చికిత్స అందకపోవడంతోనే మృతి చెందాయని యజమానితో పాటు రైతులు ఆరోపించారు. యజమాని వివరాల ప్రకారం.. గురువారం ఉదయం రెండు ఎద్దులను మేతకు తీసుకెళ్లా మేసిన కొద్దిసేపటికి ఒకే సారి కింద పడిపోయాయి. ఏదో పురుగుల మందు తిని ఉంటాయని వెంటనే పశువుల దవాఖానకు తీసుకువచ్చా. డాక్టర్ ఫర్వేజ్ హైమద్ వాటిని పరిశీలించి సూది ఇచ్చాడు. ఏమికాదు నార్మల్ అంటూ తాళం వేసి వెళ్లి పోయాడు. దవాఖానలో వైద్య సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఇంటికి తీసుకెళ్లా. రాత్రి మృతి చెందాయి. పశు వైద్య సిబ్బంది పర్యవేక్షణలేకపోవడం, వైద్యం అందక మృతి చెందాయని యజమాని బలిరాం ఆవేదన వ్యక్తం చేశాడు. పశువైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ఎడ్లు మృతి చెందాయని రైతులు నిరసన వ్యక్తం చేశారు. నష్టపరిహారం ఇవ్వాలని ఎడ్ల కళేబరాలతో దవాఖాన ఎదుట బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పశువైద్యాధికారి కిషన్, ఇన్‌చార్జి డాక్టర్ ఫర్వేజ్ హైమద్ దవాఖానకు చేరుకొని రైతులను సముదాయించారు. ఆ రైతు ఎడ్ల మీదనే కుటుంబ పోషణ ఉందని నష్టపరిహారం ఇవ్వాలని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ రైతుకు తమ వంతు సహాయం కింద రూ.25వేలు ఇస్తామని పశు వైద్య సిబ్బంది ఒప్పుకున్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తీజ్

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ: మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, ఆగస్టు 30 : గిరిజన తండాల్లో సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం నేరడిగొండలోని కేజీబీవీ, లఖంపూర్ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన తీజ్ ముగింపు వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థినులు తీజ్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుతో విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందని, ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులు, గురువులు, పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. తీజ్ బుట్టల వద్ద ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఇచ్చోడ మాజీ ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, కృష్ణారెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, నాయకులు అంబేకర్ పండరి, శిరీష్‌రెడ్డి, సురేందర్‌యాదవ్, సద్దాం, సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం రజిత, అశోక్‌రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నేరడిగొండ, ఆగస్టు 30 : బోథ్ నియోజకవర్గంలోని 14 మంది సీఎంఆర్ఎఫ్ కింద చెక్కులు మంజూరు కాగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఏనుగు కృష్ణారెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు రాథోడ్ సురేందర్, గులాబ్‌సింగ్, అంబేకర్ పండరి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం : కాపాడిన పోలీసులు

సోన్, ఆగస్టు 30 : సోన్ మండలం మాదాపూర్ గోదావరి పుష్కరఘాట్ వద్ద శుక్రవారం నిర్మల్ జిల్లా ఓ గ్రామానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకుందామని వెళ్లింది. మహిళ భర్త నిజామాబాద్ నుంచి డయల్ 100 చేయగా తక్షణమే బ్లూకోల్ట్ సిబ్బంది, కానిస్టేబుల్ సిబ్బంది శేఖర్, నరోత్తం వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆ మహిళను కాపాడారు. కౌన్సెలింగ్ ఇచ్చ ఆమె తండ్రికి అప్పజెప్పారు. దీంతో సిబ్బందిని పలువురు అభినందించారు.

నేడే కేజీబీవీలో ఖాళీల భర్తీ కోసం చివరి తేదీ

ముథోల్, ఆగస్టు 30 : ముథోల్‌లోని కేజీబీవీలో ఖాళీల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు శనివారం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి గడ్‌పాలే మైసాజీ ఒక ప్రకటనలో తెలిపారు. స్కావేంజర్ పోస్టుతో పాటు అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకొని అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు పూర్తి చేసిన దరఖాస్తులను మండల విద్యావనరుల కేంద్రంలో సమర్పించాలని సూచించారు.

అధికారిక కార్యక్రమాల్లో బీజేపీ లీడర్లు

ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన అధికారుల సమీక్ష సమావేశం (ఫైల్)

కుంటాల, ఆగస్టు 30 : కుంటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీన ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అధ్యక్షతన జరిగిన ఓ అధికారిక సమీక్షా సమావేశంలో స్థానిక బీజేపీ నాయకులు పాల్గొనడం చర్చనీయాంశమైంది. ఆ నాయకులు వేదికపై ఆసీనులవడమేకాక వారు అధికారుల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశ్నలడగడం వివాదస్పదమైంది. ఈ క్రమంలో కుంటాల మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సమత, తన భర్త కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్‌తో కలిసి శుక్రవారం తహసీల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తాను కూడా సర్పంచ్‌గా, ఎంపీటీసీగా పని చేసిన అనుభవం ఉందని తదుపరి జరిగే అధికారిక సమావేశాల్లో పాల్గొని అవకాశం ఇవ్వాలని కోరారు.

బీజేపీ నాయకులు పాల్గొనడం సరికాదు

–దొనికెన సమత, మాజీ సర్పంచ్, కుంటాల

ఇటీవల ప్రభుత్వ కార్యాలయంలో ఎమ్మెల్యే నిర్వహించిన అధికారుల రివ్యూ మీటింగ్‌లో పలువురు బీజేపీ నాయకులు పాల్గొనడం సరికాదు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసినప్పటికీ ఆ సమావేశంలో నిబంధనలకు విరుద్ధంగా కొందరు నాయకులు అధికారులను ప్రశ్నించి ఇబ్బందులకు గురిచేయడం బాధాకరం.

ఆలయంలో శ్రావణ లక్ష్మీ వ్రత పూజలు

బాసర, ఆగస్టు 30 : బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్రంలో శుక్రవారం శ్రావణ లక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతపూజ, అమ్మవారి వత్ర కథ తొరగ్రంథి పూజ ధారణ లక్ష్మీ నామార్చణ, తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

కారుపై కూలిన చెట్టు.. తప్పిన ప్రమాదం

ధ్వంసమైన కారు అద్దం

బాసర, ఆగస్టు 30 : బాసర సరస్వతీ అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ కుటుంబానికి తృటిలో ప్రమాదం తప్పింది. శుక్రవారం వేద వ్యాస మహర్షి ఆలయం వద్ద రోడ్డు మార్గాన ఓ భక్తుడు కారు పార్కింగ్ చేసి అమ్మవారి దర్శనానికి వెళ్లారు. పార్కింగ్ చేసిన కారుపై ఎండిన వృక్షం పడడంతో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. చెట్టు పడ్డ సమయంలో కారులో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం

కుభీర్, ఆగస్టు 30 : ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి (కాంగ్రెస్) ప్రభుత్వం మెడలు వంచి రూ.2లక్షల రుణమాఫీ చేయిస్తామని బీజేపీ మండలాధ్యక్షుడు ఏశాల దత్తాత్రి అన్నారు. శుక్రవారం కుభీర్‌లోని శ్రీ శివసాయి ఆలయ ప్రాంగణంలో పార్టీ సభ్యత్వ నమోదుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. రూ.2లక్షల వ్యవసాయ రుణాల మాఫీపై ఆంక్షలు విధించి చేతులు దులుపుకునే ప్రయత్నాన్ని మానుకుని బేషరతుగా రైతులందరి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సావుల మల్లన్న, గంగాధర్, మల్లేశ్, జాదవ్ పండిత్, శంకర్, సాయి, నాగభూషణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అభినందన

ప్రశంసా పత్రాలతో ఉపాధ్యాయులు

నర్సాపూర్(జీ), ఆగస్టు 30 : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతగా నిలిచిన నర్సాపూర్ (జీ) మండల కేంద్రం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను శుక్రవారం అభినందించారు. పాఠశాలకు చెందిన డీ దేవేందర్, చైతన్యరాణి, రాణి తిరుమల, విజయ, సాయినాథ్, గంగాధర్ వివిధ క్రీడల్లో పాల్గొని మొదటి బహుమతి, ద్వితీయ ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కిషన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుణమాఫీ పొందని రైతుల వివరాలు ఇవ్వాలి

ఖానాపూర్, ఆగస్టు 30: పంటల సాగుకు రుణం తీసుకొని పలు కారణాలతో రుణమాఫీ పొందని రైతులు తమ కుటుంబ వివరాలు వ్యవసాయశాఖ అధికారులకు ఇవ్వాలని ఖానాపూర్ ఏడీఏ సుజాత సూచించారు. శుక్రవారం ఖానాపూర్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రుణమాఫీ పొందని రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్‌కార్డు లేక రుణమాఫీ పొందని రైతులు కుటుంబ సభ్యుల డ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ అధికారులకు ఇచ్చి మ్యాపింగ్ చేసుకోవాలని అన్నారు. గ్రామాల వారిగా వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. 31న సుర్జాపూర్, మేడంపెల్లి, బాదనకుర్తి, సెప్టెంబర్ 1న మస్కాపూర్, గంగాయిపేట్, 2న రాజురా, బావాపూర్, సింగపూర్, ఇక్బాల్‌పూర్, 5న గోసంపల్లె, దిలావర్‌పూర్, గోడలపంపు, కొత్తపేట, బావాపూర్(కే) రుణమాఫీ క్యాంపులు ఉంటాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు చందన, రాకేశ్, రైతులు పాల్గొన్నారు.

మళ్లీ కోతకు గురైన రెంకొని వాగు

తెగిపోయిన దిలావర్‌పూర్ రెంకొని వాగు అప్రోచింగ్ రోడ్డు

ఖానాపూర్ రూరల్, ఆగస్టు 30 : గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దిలావర్‌పూర్ రెంకొని వాగు అప్రోచింగ్ రోడ్డు మళ్లీ కోతకు గురైంది. వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వంతెన నిర్మాణ పనులు ఇంకా చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పాటి వర్షానికి సైతం అప్రోచింగ్ రోడ్డు కోతకు గురికావడంతో ఆ రోడ్డు గుండా వెళ్లే వాహన చోదకులు, గ్రామస్తులు ఇక్కట్లకు గురవుతున్నారు. కొన్ని గంటల పాటు వాగు వరదతో పొంగిపొర్లడంతో ప్రమాదాలు జరగకుండా పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు. ఇప్పటికైన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గ్రామవాసులు కోరుతున్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయంలో చోరీ

ఎదులాపురం,ఆగస్టు 30 : ఆదిలాబాద్‌లోని ఫిల్టర్ బెడ్‌లోని అభయాంజనేయ స్వామి మందిరంలో శుక్రవారం తెల్లవారుజామున హుండీ చోరీ ఘటన చోటు చేసుకుంది. ముగ్గురు దుండగులు ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. హుండీని ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు. అదేవిధంగా చించ్వాడలోని కిరాణా దుకాణంలోనూ షట్టర్ పగులగొట్టి చోరీకి యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి వన్ టౌన్, టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

1వ తేదీన లేబర్ కార్డు నమోదు ప్రక్రియ

ఎదులాపురం, ఆగస్టు 30 : ఆదిలాబాద్‌లోని తనీషా గార్డెన్‌లో కార్మిక శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 10:30 గంటలకు లేబర్ కార్డు నమోదు ప్రక్రియ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు గాజంగుల రాజు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేతాజీచౌక్‌లో వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు రూ.5 వేల పింఛన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

కేజీబీవీ తనిఖీ

తాంసి, ఆగస్టు 30 : తాంసిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం మండల ప్రత్యేకాధికారి, జిల్లా ప్రణాళికాధికారి వెంకటరమణ తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు రిజిస్టర్లను పరిశీలించారు. సరుకుల నిల్వలతో పాటు వంటశాలలో భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యాలు, అసౌకర్యాలను ఎస్ఓ సౌజన్యను అడిగి తెలుసుకున్నారు. సీపీవో వెంకటరమణ పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో గడ్డం మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గంగన్న ఉన్నారు.

వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

ఎదులాపురం, ఆగస్టు 30 : వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడర్స్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎస్పీ గౌష్ ఆలంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సీవోసీ వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు. వెబ్‌సైట్‌లో పొందుపర్చిన విషయాలను పరిశీలించారు. అనంతరం ముఖ్య అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో సీవోసీ అధ్యక్షులు కమల్ కిశోర్ అగ్వార్, గండ్రత్ సంతోష్, కొత్తవార్ రాజేశ్వర్, కౌన్సిలర్ సతీశ్ పాల్గొన్నారు.

న్యాయమైన విత్తనాలు అందించేందుకు ప్రణాళికలు

మాట్లాడుతున్న తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్ రెడ్డి

ఎదులాపురం, ఆగస్టు 30 : వ్యవసాయంలో విత్తనం ఎంతో కీలకమని దానిని రైతులకు నాణ్యమైవి అందించేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు యాసంగిలో విత్తనాలు సరఫరా చేసేల ప్రయత్నాలు సాగిస్తున్నామన్నారు. అందులో భాగంగానే జిల్లాలలో పర్యటిస్తూ రైతులు, అగ్రో, సహకార సంఘాల వారితో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాసంగిలో విత్తనాలు అధికంగా ఇచ్చేల చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

బోథ్, ఆగస్టు 30 : బోథ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం టీజీఈఏపీసీటీ (తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) శిక్షణ తరగతుల నిర్వహణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోవా విఠల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాలలో ఈఏపీసీఈటీ–2025 ఈ సంవత్సరానికి సంబంధించి కళాశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మణ్, సురేశ్, రాజు, అనిల్, నాందేవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంత్ సేన మహారాజ్ పుణ్యతిథి

ఇచ్చోడ, ఆగస్టు 30: ఇచ్చోడలోని విఠలేశ్వర ఆలయంలో శుక్రవారం నాయీ బ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేన మహారాజ్ పుణ్యతిథి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ హాజరై సంత్ సేన మహారాజ్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వడ్నాల రవి, సభ్యులు రాము, సింగారపు లక్ష్మీనారాయణ, రాములు, జనగామ లక్ష్మీనారాయణ, ప్రసాద్, ప్రభాకర్, విఠల్, రవి, గంగన్న పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన యువతి మృతి

ఇచ్చోడ, ఆగస్టు 30 : కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్యకు యత్నించిన యువతి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముక్రా(కే) గ్రామానికి చెందిన తల్వారే శ్రీదేవి(18) నాలుగు నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతుంది. దవఖానల్లో చికిత్స చేయించిన నయం కాలేదు. ఈ నెల 27వ తేదీన ఉదయం 6.30 గంటలకు గుర్తు తెలియని మందు తాగి స్పృహ తప్పి పడిపోయింది. గమనించి తండ్రి తల్వారే శ్రీదేవిని 108లో రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి

ఎదులాపురం, ఆగస్టు 30 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్‌లో గల బాలికల ఆశ్రమ పాఠశాలలో రూ.75 లక్షలతో నిర్మించనున్న డార్మెటిక్‌కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానికులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు ప్రకాశ్, ఆకుల ప్రవీణ్. సంతోష్, రఘుపతి వేణుగోపాల్, లాలామున్న, సూర్యకిరణ్, శేఖర్, స్వామి రెడ్డి పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

బోథ్, ఆగస్టు 30: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ రమేశ్ అన్నారు. శుక్రవారం మర్లపెల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల బరువులు నమోదు చేయాలి

బోథ్, ఆగస్టు 30 : అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల బరువులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని డీడబ్ల్యూవో సబితా సూచించారు. శుక్రవారం బోథ్‌లోని మార్కెట్ యార్డులో ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్ఎఫ్‌పీ (సూపర్‌వైజర్ సప్లిమెంటరి ఫీడింగ్ ప్రోగ్రామ్) గురించి డీడబ్ల్యూవో అవగాహన కల్పించారు. సమావేశంలో సీడీపీవో సౌందర్య, సానాల పీహెచ్‌సీ వైద్యులు నవీన్ రెడ్డి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పూలాజీబాబా శత జయంత్యుత్సవాలు

తలమడుగు, ఆగస్టు 30 : ఆధ్యాత్మిక ధ్యాన గురువు పరమహంస సద్గురు పూలాజీబాబా శత జయంతి ఉత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలోని ధ్యాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పిడుగు అభిరాంరెడ్డి ధ్యాన మందిరానికి 50 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు. సీనియరల్ మాస్టర్ సునీత వెంకట్, ఆలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి సునీత రెడ్డి, ఇందిరమ్మ. రాధమ్మ. అనిత, పొచ్చన్న, నవీన్ రెడ్డి, శ్రీకాంత్, గంగన్న, రవికాంత్ యాదవ్, నారాయణ, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు

తలమడుగు, ఆగస్టు 30 : గణేశ్ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఎలాంటి ఆటంకాలు కలగకుండా నిర్వహించుకోవాలని రూరల్ సీఐ ఫణిందర్ యూత్ గణేశ్ ఉత్సవాల కమిటీ సభ్యులకు సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. రూరల్ సీఐ ఫణిందర్, ఎస్ఐ అంజమ్మ మాట్లాడుతూ ప్రతి గణేశ్ మండపం వారు ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. మండపం దగ్గర ఎలాంటి ఆంటకాలు కలిగిన బాధ్యులు కమిటీ సభ్యులేనని అన్నారు. విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని మండపాల్లో విద్యుత్‌ను వినియోగించుకోవాలన్నారు. మండపం దగ్గర ఎలాంటి సమస్య వచ్చిన సీఐ 87126 59915, ఎస్ఐ 8712 659 928 నంబర్లకు సంప్రదించాలని సూచించారు. 100 నంబర్‌కు సమాచారం అందిస్తే వెంటనే ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఖైజర్, గణేశ్ ఉత్సవ కమిటీ నాయకులు నల్ల పద్మాకర్ రెడ్డి, దాతాజీ కిరణ్, ఆయా గ్రామాల యూత్ అధ్యక్షులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా బీఈడీ కౌన్సెలింగ్

ఉట్నూర్, ఆగస్టు 30 : ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఈడీ కౌన్సెలింగ్ శుక్రవారం సజావుగా సాగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఉప సంచాలకుడు జాదవ్ వసంత్‌రావ్, కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు. గణితంలో 25 సీట్లు, భౌతిక శాస్త్రంలో 10, జీవశాస్త్రంలో 25, సాంఘికశాస్త్రంలో 40 సీట్లు భర్తీ చేశారు. కార్యక్రమంలో ఏవో రఘు, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీ-హబ్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

ఎదులాపురం, ఆగస్టు 30 : ఆదిలాబాద్ రిమ్స్‌లోని టీ–హబ్‌ను శుక్రవారం రాత్రి డీఎంహెచ్‌వో కృష్ణ తనిఖీ చేశారు. టీ–హబ్ ద్వారా చేస్తున్న వివిధ టెస్టు రికార్డులను పరిశీలించారు. టీ–హబ్ పరిసరాలలో అపరిశుభ్రంగా ఉండడంతో మేనేజర్‌పై అసహనం వ్యక్తం చేశారు. ఆయన వెంట డీఎంవో ఎం శ్రీధర్, మేనేజర్, సిబ్బంది ఉన్నారు.

పోలీసుల హింసను అదుపు చేసేదెప్పుడూ


ఆందోళన చేస్తున్న నాయకులు

ఉట్నూర్, ఆగస్టు 30: కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల హింసను అదుపు చేసేదెప్పుడో చెప్పాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు మరిచారన్నారు. మళ్లీ ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉంటుందని పేర్కొన్నారు. అదికూడ మరిపోయారన్నారు. అవే ముందస్తు అరెస్టులతో నిరుద్యోగ, ఉద్యోగ సంఘాలను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అలాగే ధర్నాలు, మీటింగ్‌లకు అనుమతి ఇవ్వరూ...అదే జులుం, అదే దెబ్బలు...ఇవేనా ప్రజాస్వామ్య పాలన అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 30 : కొత్తగూడ(జీ) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు కుమ్ర శ్రీనివాస్ విద్యార్థులకు టై, బెల్టు, షటిల్ బ్యాట్‌లు, క్యారం బోర్డులు, చెస్, క్రికెట్ బ్యాట్ వంటి ఆట వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ ప్రకాశ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఒకరిపై ఫోక్స్, ఎస్సీ, ఎస్టీ కేసు

ఇంద్రవెల్లి, ఆగస్టు 30 : ఇంద్రవెల్లికి చెందిన ఓ మైనర్ బాలికకు మాయామాట్లలు చెప్పి మోసం చేసిన యువకుడిపై ఫోక్స్, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. శుక్రవారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...ఉట్నూర్‌కు చెందిన షేక్ తోహిత